

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 20 జూన్ 2025

పేజీలు 11


# తడలో పడకేసిన పారిశుద్ధ్యం

ప్లాస్టిక్ వ్యర్థాలతో కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్న తడ పట్టణం



**కొన్నిచోట్ల దుర్గంధమైన వాసన వెదజల్లుతున్న వైనం**

**వ్యాధుల రోగానపడే అవకాశం ఉందంటున్నా ప్రజలు**

**పట్టించుకోని తడ పంచాయతీ అధికారులు**

**తడ, మేజర్‌న్యూస్:**

తడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నా ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయింది. ఇటీవల కురిసిన వర్షానికి ఆది మొత్తం తడిసిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కరోనా కలకలం రేపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు అంతేకాకుండా విషజ్వరాలతో చిన్నారుల నుంచి పెద్దల వరకూ అల్లాడుతున్నారు. ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తడ పట్టణంలో నిత్యం చెత్తను తొలగించడంతోపాటు మురుగు నీటిని బయటకు రాకుండా డ్రైనేజీ ద్వారానే పంపి బ్లీచింగ్ చల్లాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదనే పట్టణ ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఎటు చూసినా చెత్త దిబ్బలు, మురుగు కాలువలతో అధ్వానంగా ఉంది. చెత్త సేకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్తబండి

మిగతా 2లో

## మహిళా డీలర్‌ను వేధిస్తున్న విలేకరిపై చర్యలు తీసుకోండి

**తహసీల్దార్‌కు మహిళా డీలర్ వినతి**

**పాలసముద్రం మేజర్‌న్యూస్:**

మహిళా డీలర్‌గా ఉన్న తనను ఓ విలేఖరి తరచూ వేధిస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నాడంటూ అతనిపై చర్యలు తీసుకోవాలని గురువారం పాలసముద్రంకి చెందిన ఏడవ షాపు చౌక దుకాణ డీలర్ దీప తహసిల్దార్ అరుణకుమారిని కలిసి వినతి పత్రం అందించారు. బాధిత డీలర్ దీప మాట్లాడుతూ తాను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాఆర్థిక పరిస్థితిని చూసి పాలసముద్ర మండలానికి చౌకదుకాణం డీలర్గా అవకాశం వచ్చిందని అప్పటినుండి ప్రభుత్వ నిబంధనల మేరకు మండల తహసీల్దార్ సూచనల మేరకు రేషన్ కార్డుదారులకు నిత్యావసరాలను అందిస్తున్నానన్నారు. ఈ నేపథ్యంలో ఓ పత్రికకు చెందిన విలేకరి

మిగతా 2లో







## మండల టీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం



**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండల టీడీపీ మండల అధ్యక్షుడుగా దువ్వూరు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శిగా దోసకాయల కృష్ణమూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గూడూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ఈశ్వరవాక శివకోట రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్న జిల్లా, మండల టీడీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, హరీష్ నాయుడు నెల్లూరు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండారు కాలనీలో నివాసం ఉంటున్న 16 సంవత్సరాల రమణి తప్పిపోయినట్లు కుటుంబ సభ్యులు ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈస్ట్ ఎస్సై హేమాద్రి కథనం మేరకు... రమణి, బాలిక తల్లిదండ్రులు బండారు కాలనీలో నివాసం ఉంటున్నారు. రమణి నగరంలోని ఒక ప్రైవేటు దుకాణంలో సేల్స్ గర్ల్‌గా పని చేస్తున్నారు. బుధవారం ఉదయం డ్యూటీకి వెళ్లిన రమణి సాయంత్రం ఎంత సమయం అయినప్పటికీ రాకపోవడంతో అదృశ్యమైనట్లు గుర్తించి తల్లిదండ్రులు ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై హేమాద్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సన్మానించిన పాఠశాల చైర్మన్



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ ఎం. రెడ్డి ప్రదీప్ ఆదర్శ పాఠశాల తల్లి దండ్రుల కమిటీ ఛైర్మన్ ఉయ్యాల శ్రీనివాసులు, వైస్ చైర్మన్ టీ.షబీనా(సయ్యద్ భాషా) మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అన్ని వేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.

## చిత్తూరు హైరోడ్డు విస్తరణలో ముందడుగు

### కట్టమంచి వద్ద వంద అడుగుల రోడ్డు విస్తరణకు భూ సేకరణ

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగరంలో హైరోడ్డు విస్తరణలో భాగంగా గురువారం కీలక ముందడుగు పడింది.



ప్రైవేటు యజమానులను ఒప్పించివంద అడుగుల మేర రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాన్ని సేకరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ల మార్గనిర్దేశం తో కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రధానమైన హైరోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఏసీపీ నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం కట్టమంచి ప్రాంతంలో వెంకుశ కళ్యాణమండపం వద్ద వంద అడుగుల రోడ్డు వెడల్పు చేయడానికి అవసరమైన స్థలాన్ని సుమారు 200 అడుగుల పొడవుతో సేకరించడం జరిగింది. ఈ మేరకు ప్రహరీ గోడను తొలగించి రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించారు. ఇక్కడే మరికొన్ని ప్రైవేటు స్థలాల నుంచి రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాన్ని సేకరించి సదరు స్థలంలోని నిర్మాణాలను తొలగించారు. కార్యక్రమంలో టీబీపీవోలు, ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్ షాపులలో శుభ్రత పాటించాలి

**పలమనేరు మేజర్ న్యూస్:** మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలోని హెూటల్స్, చికెన్ సెంటర్స్, పరిశుభ్రత పాటించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ గ్లాసులు విక్రయిస్తున్న 10 షాపులకు 5వేలు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఇంకను ఎవరైనా దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు విక్రయిస్తే జరిమానా విధిస్తామని వారు తెలిపారు. హెూటల్స్, చికెన్ సెంటర్స్ లో ఆ పరిశుభ్రత ఎక్కువగా ఉన్నందువలన ఈ తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా చికెన్ కూడా ఆ రోజుకు చికెన్ వికరించాలని చికెన్ ను ఫ్రిడ్జ్ లో పెట్టి మరసటి రోజు కూడా విక్రయిస్తున్నారు. దీనివలన ప్రజలు అనారోగ్యం పడవలసిన పరిస్థితి వస్తుందన్నారు. హెూటల్లో కూడా నాణ్యత పరిమాణాలు పాటించాలని సూచించారు. లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది గోవిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా డీలర్‌ను వేధిస్తున్న విలేకరిపై చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

తాను ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని నీపై మా పత్రికలో వార్తలు రాస్తానని అలా రాయకూడదంటే నాకు అడిగిన డబ్బులను ఇవ్వాలని బెదిరించుతున్నారని తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ విలేఖరి తాను తన కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న సిమెంట్ ఇటుక బటీల ద్వారా రూ.12వేలకు సిమెంట్ ఇటుక కొనుగోలు చేశాడని అందులో ఐదు వేల రూపాయలు జమ చేశాడని మిగిలిన డబ్బులను అడిగినందుకు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తన పత్రికలో వార్తలు రాస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అతను రాసిన తప్పుడు వార్తలకు మండల తాసిల్దార్ కార్యాలయం నుండి అధికారులు తన దుకాణానికి గురువారం వచ్చి అన్ని పరిశీలించారని అన్ని ప్రభుత్వ నిబంధన మేరకు సక్రమంగానే ఉందని తెలపడం జరిగిందని అయితే అన్ని నిబంధనల మేరకు ఉన్న ఆ విలేకరి కేవలం నాపై బురద జల్లు వార్తలు రాస్తూ ఒక మహిళ డీలర్ అని కూడా చూడకుండా తరచూ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడని అతనికి సంబంధించిన అన్ని వివరాలను తాసిల్దార్‌కి ఇచ్చామని బాధిత డీలర్ దీప తెలిపారు. అతనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ అరుణకుమారిని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

# తడలో పడకేసిన పారిశుద్ధ్యం

(మొదటిపేజీ తరువాయి)

సైతం రోజు తమ వీదులకు రావడం లేదంటూ మహిళలు ఆరోపిస్తున్నారు. ఇళ్ల మధ్యలో, పాఠశాలల పక్కన, బస్టాండ్ ఆవరణంలో చెత్త కుప్పల కుప్పలుగా ఉండడంతో అక్కడ పందులు స్వైర విహారం చేసే అవకాశం ఉన్నప్పటికీ పాలకులు అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదని అనే నిబంధనను తడ లో ఎక్కడ కనిపించడం లేదని ఈ చెత్త కుప్పలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలతో అర్థము అవుతుంది. తడ పట్టణం శ్రీ సిటీ ,మాంబట్టు సెజ్ ల తో మహానగరాల కన్నా ఎంతో అభివృద్ధి చెందుతుండగా తడ పట్టణం మాత్రం అభివృద్ధిలో శూన్యమని తెలుస్తుంది. డ్రైనేజీలు అస్తవ్యస్తంగా వసగా ఉండడం ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం ఆ చెత్తను నిత్యం పారిశుద్ధ్య కార్మికులతో తొలగించకపోవడం ఇందుకు నిదర్శనమని సంబంధిత పంచాయితీ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణంలో నిత్యం చెత్తను తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని తడ పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

### రూ.6లక్షల జరిమానా తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గారు గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా కేసులో ఒక ముద్దాయి అరెస్టయ్యాడు. ఇతను తమిళనాడుకు చెందిన పరమన్ అన్బు కాగా, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ కరకంబాడీ ఫారెస్ట్ బీటు, కృష్ణాపురం సెక్షన్ తిరుపతిలో పట్టుబడ్డాడు. ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

# మైనర్ బాలికపై అత్యాచారం


### నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**

అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బలికపై అత్యాచారంకు పాల్పడిన నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు అలిపిరి ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఉప్పరపాలెంకు చెందిన ప్రభు ఆ బాలికకు మాయ మాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. నిందితుడు ప్రభు పరారీలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మామిడి రైతులకు మద్దతు ధర కన్నా తక్కువ చెల్లిస్తే చర్యలు: కలెక్టర్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తోతాపురి మామిడిపై మద్దతు ధర కన్నా తక్కువ చెల్లిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. గురువారం గంగాధర నెల్లూరులోని జైన్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశ్రమ యాజమాన్యం, రైతులతో సమీక్షించారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేర తోతాపురి మామిడికాయలకు మద్దతు ధర చెల్లించాలని, ట్రేడర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. మద్దతు ధర కంటే తక్కువ చెల్లిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గుజ్జు పరిశ్రమలకు మామిడికాయలను తెచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించి త్రాగునీరు, భోజన వసతిని ఏర్పాటు చేపించాలని తహసిల్దారులను, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మామిడి పంట ఉత్పత్తి కన్నా ఎక్కువగా ఉన్న కారణంగా ప్యాకింగ్ మెటీరియల్ను సమకూర్చుకుని ప్రొసెసింగ్ యూనిట్ల కెపాసిటీని పెంచుకోవాలని సూచించారు. మామిడికాయలను కొనుగోలు చేసిన యాజమాన్యం సకాలంలో రైతులకు రావలసిన డబ్బులను అందించాలన్నారు. ధరల విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలయేలా చూడాలన్నారు. సీరియల్ నెంబర్ ప్రకారమే లోడ్ ఉన్న రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. టోకెన్ పద్ధతి కచ్చితంగా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా చివరి కేజీ వరకు కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ రైతులకు తెలిపారు. మండలాల్లో తహసిల్దారులు, ఉద్యాన అధికారులు మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



## యువత మండల అధ్యక్షులుగా సాయిమౌళి రెడ్డి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలం మల్లాంకు చెందిన దువ్వూరు సాయిమౌళిరెడ్డి తెలుగు దేశం పార్టీ యువత చిట్టమూరు మండల అధ్యక్షులుగా ఎంపిక య్యారు. బుధవారం పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన సంస్థా గత ఎన్నికల్లో యువత మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించి, మండ లంలో చెరగని ముద్ర వేసుకున్న



చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి దంపతుల కుమారుడైన సాయిమౌళి రెడ్డికి చిన్న వయసులోనే మండల స్థాయి కీలక పదవి అలంకరించడంపై అభినందనలు వెల్లువెత్తాయి. ప్రజాసేవలో విజయం సాధించాలని పలువురు ఆయనను గురువారం పూలమాలలు, శాలువాలతో సన్మా నించి, సత్కరించి కోరుకున్నారు. తనకు పదవి కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేసిన మౌళిరెడ్డి, తల్లిదండ్రుల ఆశీస్సులతో, తమకు అత్యంత ఆత్మీయులు, ఆప్తులు, పెద్దలు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అడుగుజాడల్లో పార్టీ ప్రయోజనా లకు క్రమశిక్షణతో, ప్రణాళిక బద్ధంగా, యువత ఆశయ సాధనకు అంకితమై పని చేస్తానని మేజర్‌న్యూస్ తెలిపారు.

## ఐటిఐ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ లో మిగిలిపోయిన సీట్లు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ ఆనంద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సమస్యలు మిగిలిపోయిన సీట్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మహిళలకు కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జులై 15 లోపు దరఖాస్తులను స్వయంగా గాని, ఐటీఐలో గాని దరఖాస్తు చేసుకోవచ్చు వివరాలకు 9160012999, 9160960999, సంప్రదించాలని కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని పలువురు







ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో గణపతి సచ్చిదానంద స్వామి, రాధామనోహర్ దాస్, యాక్టర్ రీతు చౌదరిలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపం లో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ఆద్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నట్లు గూడూరు శాఖ అధ్యక్షులు అనిమెల్ల శివకుమార్ పేర్కొన్నారు. జూలై 6న ఆషాఢ ఏకాదశి సందర్భంగా రెండవ పట్టణంలోని ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవనమందు నెల్లూరు వాస్తవులు గొప్ప కవి, పండితోపన్యాసకులు విశ్రాంత తెలుగు పండితులు ఆలూరి శిరోమణిశర్మ దంపతుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తేది లోపల పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పూజకు కావలసిన సామాగ్రి మొత్తము కమిటీ వారు సమకూరుస్తారు. వ్రతంలో పాల్గొనతలచిన వాళ్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గూడూరు శాఖ(9440450452.)లో సంప్రదించాలన్నారు.

## రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో వక్తలు రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం, సమానత్వం, దేశ భద్రత, మహిళా సాధికారత, యువత అభివృద్ధి వంటి అంశాలకు పెద్దపీట పడుతూ, ప్రజల గొంతుగా నిలుస్తూ, నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో విలువలు, సమానవత్వం, ప్రజాస్వామిక విధానాల పరిరక్షణకు పాటుపడుతున్న రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి, సర్వేపల్లి నియోజక వర్గం ఇన్చార్జి పూల చంద్రశేఖర్, కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ రావూరి బ్రహ్మయ్య, గూడూరు నియో జకవర్గం ఓబిసి నాయకులు సుబ్బరామరాజు, సిహెచ్ వేమయ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులు

### ప్రారంభించిన అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఆయన తిరుమలలో ప్రైవేట్ వాహనాలు భక్తుల నుండి వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలియ జేశారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని చెప్పారు. ఈ ఉచిత ట్రిప్పుల ద్వారా భక్తులకు, ఆర్టీసీకి అదనపు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ శ్రీవారి ధర్మ రథాల ద్వారా తిరుమలలో ప్రతిరోజూ 300 ట్రిప్పులను తిప్పుతోందని చెప్పారు. ఆర్టీసీ బస్సులు తోడవ్వడంతో అదనంగా 80 ట్రిప్పులు తిప్పేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ప్రతి రెండు నిమిషాలకు బస్సులు అందుబాటులోకి రావ



డంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. భక్తులు బస్టాండ్ వద్దకు రాకుండా తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఈ ఆర్టీసీ బస్సులను ఎక్కడం ద్వారా నేరుగా తిరుపతికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఏ ప్రాంతంలో బస్సు ఎక్కినా తిరుమల నుండి తిరుపతికి మాత్రమే ఛార్జీలు ఉంటాయని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ సర్వీసులను భక్తులు వినియోగించుకోవాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్, టీటీడీ ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈఓ లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీసీ సెల్ మండల అధ్యక్షులుగా వెంకట రమణయ్య

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** యువత చిట్టమూరు మండల అధ్యక్షులుగా క్రియా శీలక పని తీరుతో ప్రశంసలందుకున్న దొడ్డగ వెంకట రమణయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. విశ్వ విఖ్యాత నటసార్వ భౌమ నందమూరి తారక రామారావు



తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి జండా చేతబట్టి పార్టీలో క్రియాశీలకంగా కష్టపడి పనిచేసిన బీసీ సీనియర్ నాయకులు దొడ్డగచంద్రబాబు కుమారుడు దొడ్డగ వెంకట రమణయ్య బీసీ సెల్ చిట్టమూరు మండల అధ్యక్షులుగా ఎన్నికకావ డంపై పలువురు హర్షం వ్యక్తం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలి యజేశారు. బుధవారం తెదేపా చిట్టమూరు కార్యాలయంలో నిర్వ హించిన పార్టీ సంస్థాగత ఎన్నికల్లో బీసీ సెల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన వెంకట రమణయ్యకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేసిన ఆయన పార్టీ అధిష్టానం, శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కోసం నిర్మాణాత్మకంగా, క్రియాశీలకంగా, శక్తి వంచన లేకుండా కష్టపడి పనిచేస్తానని వెంకట రమణయ్య మేజర్‌న్యూస్‌కు తెలిపారు.

## చిన్న పిల్లల భవిష్యత్తు ఆందోళనకరం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఏరూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల నుండి వేరే పాఠశాలకు తమ పిల్లలను పంపించలేమని, అధికారులు సమస్య గుర్తించి పరిష్కరించాలని స్థానికులు అభ్యర్ధించారు. ఏరూరు గ్రామంలో ఒకటో తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులు చదువులు కొనసాగిస్తున్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు చదివే పిల్లలను సమీపంలోని అల్లీపురం పాఠ శాలలోని తరగతులకు మార్చారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాఠశాల ముందు



వారంతా కలిసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాఠశాలలో చదువుకుంటున్న తమ పిల్లలను రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న మరో పాఠశాలకు వెళ్ళి చదువుకోమని చెప్ప డం ఏమిటని ప్రశ్నించారు. అల్లీపురం పాఠశాలలో కనీసం తరగ తుల గదులు కూడా లేవని, ప్రధాన రహదారి మీదుగా అల్లీపురం పాఠశాలకు వెళ్ళాల్సి ఉందని, ఆ మార్గంలో భారీ లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అధికారులు స్పందించి తమ గ్రామంలోని పాఠశాలలోనే పిల్లలు చదువుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

### ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 21న ఉదయం 5.45 గంటల నుంచి 7.15 వరకు ఎస్వియు తారకరామ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందని, యూనివర్సిటీ నుంచి 3 వేల మంది, తిరుపతి జిల్లా కలెక్టరు పక్షాన 4వేల మంది, దాదాపు 7వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి ఎస్వీయు ఉపకులపతి, తిరుపతి జిల్లా కలెక్టర్, తదితర పరిపాలన యంత్రాంగం హాజరవుతున్నారని, అందరూ ఒకే విధమైన టీ షర్టులు ధరించి, కార్యక్రమంలో పాల్గొంటారని, యస్వీయూ గ్రౌండ్‌లో మొత్తం కార్పెట్లతో ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. ఈ యోగా కార్యక్రమంలో నలుగురు ప్రధాన వ్యాయామ నిపుణులు, ఆరు మంది సహాయకులు సిద్ధంగా వున్నారని, విశ్వవిద్యాలయంలో సైన్స్, ఆర్ట్స్, మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గత నెల 21 నుంచి శిక్షణ తరగతులు క్యాంపస్‌లోని అన్నమయ్య భవన్, బాస్కెట్ బాల్ కోర్టు తదితర ప్రాంతాల్లో జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమం డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించడం జరుగుతుందని, విశ్వవిద్యాలయంలోని ప్రతి విద్యార్థి, ఉద్యోగులు పాల్గొంటారన్నారు.





## మూడు కిలోల గంజాయి స్వాధీనం.. నలుగురు అరెస్ట్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన రేణిగుంట అర్బన్ పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి ఆధ్వర్యంలో సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు, రేణిగుంట ఎస్డిపిఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, దాడిలో కర్ణాటక రాష్ట్రము కి చెందిన భరత్, దినేష్ అలియాస్ మెల్విన్, నితేష్, మరియు ఒరిస్సా రాష్ట్రనికి చెందిన జోగిందర బచ్చా అను నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న బ్యాగులులో మూడు కిలోల గంజాయి (3 ప్యాకెట్లు) స్వాధీనం చేసుకున్నామని రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, తెలిపారు. నలుగురు నిందితులపై కేసు నమోదు వారిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## కౌలు రైతు కష్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టదా

**పలమనేరు మేజర్ న్యూస్:** దేశానికి వెన్నుముక అన్నదాత అని గొప్పలు చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కౌలు రైతు కష్టాలు పట్టవా అంటూ జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం ఘాటుగా పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు పార్థసారథి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.వి మునిరత్నం, మణి, సూర, శ్రీనివాసులు, గుర్రం సుబ్రహ్మణ్యం, అనసూయ మాట్లాడుతూ.... దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో నిత్యం ఎప్పుడో ఒకచోట రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారని వెన్నుముక లాంటి వారు కనుమరుగైతే దేశానికి కావలసిన ఆహార ధాన్యాలను పండించే వారు ఎవరని నిలదీశారు. కార్పొరేట్ శక్తులు ప్రజాధనాన్ని కోట్లాది రూపాయలు కొల్లగొట్టి విదేశాలకు పారిపోయే వారికి ప్రోత్సాహం కల్పించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నం పెట్టే రైతన్నలను ఎందుకు ఆదుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. రైతు నాయకులు రమణారెడ్డి, నరసింహులు, సర్దార్ మాట్లాడుతూ.... దేశంలో సగానికి పైగా జనం వ్యవసాయాన్ని నమ్ముకొని రెక్కల కష్టముతో పంటల పండిస్తున్న కౌలు రైతులకు పెట్టుబడికి సాయం మందకా ఎరువులు విత్తనాలు నాణ్యత



లేక పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక కౌలు రైతు కష్టాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వడ్డీలకు అప్పు చేసి పంట పండిస్తే గిట్టుబాటు ధర లేక దళారు చేతుల్లో పెట్టి కన్నీటితో రైతన్నలు వెనుతిరుగుతున్నారని గుర్తు చేశారు. ప్రతి పంటలో నష్టాలు చవి చూస్తున్న కౌలు రైతులు మనోధైర్యం కోల్పోయి ఆదుకునేవారు లేక అనేకమంది పురుగులు మందు తాగి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు ఓట్లు కోసం ఇల్లు ఇల్లు తిరిగే అడుక్కునే నాయకులకు రైతు కష్టాలు తెలిసిన గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన మాటను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న కౌలు రైతుల చట్టాలను సైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచడములో విఫలమయ్యారని దుయ్యబట్టారు. రాను రాను కౌలు రైతులకు ప్రోత్సాహకాలు కరువై వారి నడ్డి విరిచే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కౌలు రైతుకు సబ్సిడీతో ఎరువులు విత్తనాలు వడ్డీ లేని బ్యాంకు రుణాలు పంటకు గిట్టుబాటు ధర అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ, శ్రీదేవి, వినోద్, భూదేవి, ఎల్లప్ప, గిరి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్‌పై అవగాహన కార్యక్రమం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆదేశాలతో సికెల్ సెల్జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో చిత్తూరు నగర పరిధిలోని గాయత్రీ నగర్ నందు గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భముగా జిల్లా గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ బాలికలతో ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమానికి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ మూర్తి హాజరు అయినారు. ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం కింద జూన్ 19వ తారీఖున సికిల్ సెల్ పై అవగాహన కార్యక్రమాలు జరపడం జరుగుతుంది. సికిల్ సెల్ వ్యాధి అంటే



శరీరం నందు గల రక్తంలోని హిమోగ్లోబిన్ నందు ఎర్ర రక్త కణాల క్షీణత, కొంకి ఆకారపు కణాలు ఏర్పడి ఆక్సిజన్ సరఫరా లోపించి, రక్త ప్రవాహం మందగించి పక్షవాతం, దీర్ఘకాలిక అంటువ్యాధులకు దోహదపడుతుంది. ఈ వ్యాధి లక్షణాలు, శ్వాస సరిగా ఆడక పోవటం, ఆకలి తగ్గిపోవడం, కామెర్ల లక్షణాలు కనిపించడం, జ్వరం, కీళ్ల నొప్పులు ,అలసట. ఈ వ్యాధి ఉన్న తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుంది. వంశపారంపర్యంగా జన్యు సంబంధమైన వ్యాధి. ఈ వ్యాధి వచ్చినవారు 50 సంవత్సరాల వరకు బ్రతుకుతారు. వీరు జీవితకాలం పెంచుకోవడానికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు అని తెలిపారు. కావున 0-40 సంవత్సరాలలోపు ఉన్న ఆదివాసి అందరూ రక్త పరీక్షలు చేయించుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం చివరన విద్యార్థులు అందరికీ రక్తపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎవరికైనా ఈ వ్యాధి లక్షణాలు పాజిటివ్ వస్తే వారికి ప్రభుత్వం పది వేలు పెన్షన్ ఇస్తూ మంచి ఆహారం తీసుకునేందుకు ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో యూపీఎస్సీ సత్యనారాయణపురం వైద్యాధికారి డాక్టర్ దయాసాగర్, ప్రిన్సిపల్ రేఖ, డిప్యూటీ హెచ్ఈఓ రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన సమస్యలను కమిషనర్ గురువారం కొర్లగుంట, సాయి విష్ణు లేఔట్, ఇఎస్ఐ హాస్పిటల్, తిరుమల బైపాస్ రోడ్డులోని ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాయి విష్ణు లేఔట్ లో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్‌లో అన్ని నిబంధనల మేరకు ఉన్నాయా అని మరో మారు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ వద్ద మురుగు కాలువలోని చెత్తను వెంటనే తొలగించి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు అందరూ వారివారి పరిధిలోని ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఆమె వెంట ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వరరావు, ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.



## నేడు శ్రీ వకుళామాత వారి ఆలయం తృతీయ వార్షికోత్సవం

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తల్లియైన శ్రీ వకుళామాత ఆలయం తృతీయ వార్షికోత్సవం నేడు నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. తిరుపతి సమీపాన పేరూరు బండపై శ్రీ వకుళామాత ఆలయం విరాజిల్లుతోంది. శ్రీనివాసుని దివ్యానుగ్రహం, భక్తుల సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానములు సువర్ణ శోభితమైన దివ్యవిమాన రాజగోపురములతో కూడిన సుందరమైన ఆలయంను నిర్మించారు. ఈ ఆలయం నందు శ్రీవారి ఆజ్ఞ మేరకు శ్రీవారికి నిత్యోత్సవాది కైంకర్యములను నిర్వహించే శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రోక్త విధిగా సంప్రోక్షణాది కార్యక్రమములు నిర్వహించి భక్త జనులకు అమ్మవారి దర్శనం కల్పించుటకు సకల సౌకర్యములు కల్పించినారు. అనది కాలంలోనే అమ్మవారి



అనుగ్రహము వలన తమ అభీష్టసిద్ధి పొందిన భక్తులు విశేష సంఖ్యలో విచ్చేస్తున్నారు. నేడు తృతీయ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలు శుక్రవారం ఉదయం 5.30 - 6.00 గం.ల మధ్య సుప్రభాతం, ఉదయం 6 - 8 గం.ల మధ్య నిత్యకైంకర్యాలు, మూలవర్లకు అభిషేకం, అలంకారం, నివేదన, ఉదయం 09.00 -11 గం.ల మధ్య విష్వక్సేనా రాధన, పుణ్యాహవచనము, అంకురార్పణం, మహాశాంతి హెూమం, పూర్ణా హుతి నిర్వహిస్తారు. ఉదయం 11 - 12 గం.ల మధ్య ఉత్సవమూర్తులకు అష్టోత్తర శతకలశాభిషేకం చేపడుతారు.



## మామిడి రైతులు ఆందోళన పడాలసిన అవసరం లేదు

**ఐరాల మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మామిడి రైతుకు న్యాయం చేస్తుందని ఐరాల మండల ఎంపీ డిఓ జి.ధనలక్ష్మి అన్నారు. ఐరాల మండలంలోని చికాంపల్లి లో గురువారం ఉదయం మామిడి రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానుకి ముఖ్యఅతిథిగా ఐరాల మండలం ఎంపీడీఓ జి. ధనలక్ష్మి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మామిడి రైతుకు నష్టం కలిగించకుండా తగు చర్యలు తీసుకొంటి దన్నారు. ప్రభుత్వం మామిడి పంట కొనుగోలు నిమిత్తం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నదని ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి 24,62,489 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గురువారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాలును సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ పెద్ద కొడుకుగా ఉన్నారు అని అనారోగ్య కారణాలు వల్ల ఆర్ధికంగా దెబ్బతిన్న ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తొట్టంబేడు మండలం అధ్యక్షులు మునిరాజా నాయుడు, రేణిగుంట రూరల్ పట్టణ అధ్యక్షులు చంద్రరెడ్డి, బాషా, ఏర్పేడు మండల అధ్యక్షులు నాగరాజు నాయుడు పాల్గొన్నారు.





## యోగాతో మానసిక శారీరక రుగ్మంతలు దూరం : ఎమ్మెల్యే విజయశ్రీ

**తడ, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలోని పర్యాటక కేంద్రమైన బివిపాలెం వద్ద సుమారు 500 మందితో వీడియో శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ , సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి ఇ కిరణ్మయి, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులతో గురువారం యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం నిర్వహించారు యోగా కార్యక్రమం మొదలుపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాతో మానసిక, శారీరిక రుగ్మంతలు దూరం అవుతాయని ప్రతి ఒక్కరూ యోగాను దినచర్య కార్యక్రమాలలో తప్పక అలవాటు చేసుకోవాలని, యోగా వలన మహిళలకు, పిల్లలకు, ప్రతి ఒక్కరికి మంచిదని అలాగే ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని, ఆరోగ్యంలో ఎలాంటి సమస్యలు దరి చేరవని తెలియజేశారు. ఈనెల 21వ తేదీ విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐదు లక్షల మందిచే జరిగే యోగా కార్యక్రమంలో మీరందరూ కూడా పాల్గొనవచ్చని తెలిపారు, మనిషి జీవనశైలిలో యోగాను క్రమం తప్పకుండా చేస్తే ఆరోగ్య సమస్యలు దరి చేరవని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శరత్ బాబు, ఎంఈఓ మల్లికార్జునరావు, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, విద్యార్థులు, మహిళలు, సచివాలయం సిబ్బంది, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలోని లక్ష్మీనగర్ కాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.



## 21న యోగాంధ్రను విజయవంతం చేద్దాం: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 తిరుపతి తారకరామ స్టేడియంలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. గురువారం తారకరామ స్టేడియంలో జరుగుతున్న పనులను అధికారులతో కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. గ్రౌండ్ కు వచ్చే వారందరికీ అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 21న యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో రెండు రోజులు పాటు వాకర్స్ ను అనుమతించడం లేదని తెలిపారు. జరుగుతున్న ఏర్పాట్లకు ఇబ్బంది కలగకుండా వాకర్స్ సహకరించాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, మధు, శిల్ప, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా,,కంచర్ల శ్రీకాంత్‌కి పితృ వియోగం



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ కి పితృ వియోగం.కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య గురువారం హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం స్వర్గస్తులైనారు. ప్రకాశం జిల్లా ఈనాడు విలేఖరిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన రామయ్య తర్వాతి కాలంలో హైదరాబాద్‌లో ఈనాడు సెక్రెటేరియట్ వార్తలు కవర్ చేసేవారు. స్వర్గీయ ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఈనాడులో ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థి గా పోటీ చేసే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయారు. కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ని స్థాపించి వేలాది మంది గ్రామీణ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించారు.కందుకూరులో జరిగే సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలిచేవారు. రామయ్య గారికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రామయ్య అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గం లకు కందుకూరులో జరుగుతాయి.

## 20 నుండి 21వ తేదీ వరకు ఆన్ లైన్‌లో మొబైల్ ఫోన్లు ఈ వేలం

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన ఉపయోగించినవి / పాక్షికంగా దెబ్బతిన్న 74 లాట్ల మొబైల్ ఫోన్లను జూన్ 20 నుండి 21వ తేదీ వరకు టిటిడిలో ఆన్ లైన్ ద్వారా ఈ – వేలం వేయనున్నారు. కార్బన్, ఎల్ వై ఎఫ్, నోకియా, శాంసంగ్, లావా, ఐటెల్, లెనోవా, ఫిలిప్స్, ఎల్.జి.సాంసుయ్, ఒప్పో, పోకో, ఏసర్, పానాసోనిక్, హానర్, వన్ ప్లస్, బ్లాక్ బెర్రి, ఎంఐ, జియోనీ, మైక్రోసాఫ్ట్, ఆనస్, కూల్ పాడ్, హెచ్ టి సి, మోటోరోలా, టెక్నో, ఇంఫినిక్స్, రియల్ మీ, హువాయ్, సెల్కన్, వివో, మైక్రో మాక్స్ మొబైల్ ఫోన్లు ఈఏఐడి నెం. 25132, 25133, 25134, 25135 ఆన్ లైన్ లో ఈ – వేలం వేయనున్నారు. ఆసక్తి కల్గిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ – కొనుగోలు పోర్టల్ లో రిజిస్టర్ అయిన బిడ్డర్లు వేలంలో పాల్గొనటానికి అర్హులు. ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్( వేలంలు), / ఏఈవో ( వేలంలు), టిటిడి, హరే కృష్ణ మార్గ్, తిరుపతిలో లేదా టిటిడి వెబ్ సైట్ లేదా 0877 – 2264429 ఫోన్ నెంబర్ ద్వారా గాని సంప్రదించగలరు.

## చిలకా మహా లక్ష్మి గుడికి విరాళం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్ఐసి కాలనీ చిలక మహాలక్ష్మి గుడి నిర్మాణం కొరకు. అమెరికాలో నివసిస్తున్నా కాటు కోట చంద్రశేఖర్ నాయుడు కుమార్తె అల్లుడు గుడ్లూరు శైలజ గుడ్లూరు మహేష్ వారు అమెరికాలో నివసిస్తున్నా వారి స్నేహితులు ద్వారా సెలకు మహాలక్ష్మి గుడి నిర్మాణం కొరకు 1,25,000 విరాళంగా ఇవ్వడం జరిగింది. వారు మిత్ర బృందనికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని. వారు ఆరోగ్యంగానూ. ఆర్థికంగానూ. సౌభాగ్యంగాను. సంతోషంగాను. వర్ధిల్లాలని చిలక మహాలక్ష్మి దేవస్థానం నిర్మాణ కమిటీ కోరారు.



## తమ పూర్వీకుల పేరుపై రైతు వారి పట్టా ఉంది న్యాయం చేయండి..

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** మంగళం పరిధిలోని న్యూ మంగళం గ్రామపంచాయతీ మంగళం గ్రామ లెక్క దాకల సర్వేనెంబర్ 52/2బి ఉన్న భూమిలో గురువారం తమకు ఈ భూమిపై హక్కులు ఉన్నాయంటూ ఇరు వర్గాలు స్థలం వద్దకు చేరుకోవడంతో రెవిన్యూ అధికారులు అడ్డుకొని, స్థల వివాదం ఉన్నందున ఎవరు రావద్దని హెచ్చరించారు. అర్బన్ రెవెన్యూ అధికారులు స్థానిక వీఆర్వో సతీష్ సమాచారం మేరకు ప్రస్తుతం సర్వే నెంబర్ 52/2బి లో ఉన్న ఎ3.86 సెంట్ల భూమికి సంబంధించి జాయింట్ కలెక్టర్ కోర్టులో వాజ్యం నడుస్తోంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం (అడంగల్) సర్వేనెంబర్ 52/2బి సబ్ డివిజన్ అవలేదని తెలుస్తోందన్నారు. 2004 సంవత్సరంకు ముందు ఈ సర్వే నంబర్లలో లేఅవుట్ వేసి కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, కిలారి వెంకటరమణ నాయుడు ఇద్దరూ దాదాపు 100 మందికి పైగా ఫ్లాట్లను విక్రయించారని స్థలాలు కొన్న ఫ్లాట్లదారులు తెలిపారు. 2005 తర్వాత తాము కొనుగోలు చేసిన స్థలానికి సంబంధించిన సర్వే నెంబరును అనాధీన జాబితాలో రెవెన్యూ అధికారులు ఉంచడం జరిగిందని, దీనిపై న్యాయం చేయాలంటూ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.గత ఐదేళ్లుగా జాయింట్ కలెక్టర్ కోర్టులో ఉందని, అయితే మంగళం గ్రామానికి చెందిన రైతులు కొంతమంది ఈ భూమి మా పూర్వీకులకు సంబంధించినది అంటూ ఇటీవల తాము నిర్మించుకున్న ప్రహరీలను కూల్చి నూతనంగా లేఅవుట్ వేయడానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో మూడు రోజుల క్రితం ఫిర్యాదు కూడా చేశామన్నారు. రాయలచెరువు బత్తిరెడ్డి అనే వ్యక్తికి మంగళం గ్రూపు 8లో భూమిని కేటాయించారని, ఆయన వారసులుగా చాలా సంవత్సరాల పాటు చిరుధాన్యాలను, పంటలను పండించుకున్నామని, ఆర్థికంగా చితికిపోవడం వలన వ్యవసాయాన్ని కొనసాగించుకోలేక పోయామని మరొక వర్గం వారు వివాద స్థలం వద్దకు వచ్చి తమకు రికార్డులు ఉన్నాయని చూపుతూ ఆందోళన వ్యక్తం చేశారు. తాము హక్కుదారులమని, తమకు న్యాయం చేయాలంటూ రెవెన్యూ అధికారులను వేడుకున్నారు. అయితే రెవెన్యూ అధికారులు స్థలం వివాదంలో ఉందని, జెసి కోర్టులో విచారణ పూర్తయి తుది తీర్పు వచ్చేంతవరకు ఎవరు ఇందులో ఎటువంటి నిర్మాణాలను, ప్రవేశాలను చేయకూడదని స్పష్టం చేశారు. దీంతో ఇరు వర్గాలకు చెందిన వారు అక్కడ నుండి వెళ్లిపోయారు.



## రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు.. అంబేద్కర్ రాజ్యాంగమే ముద్దు

### అప్రజాస్వామికంగా ఏతప్పు చేయని చెవిరెడ్డిని అరెస్టు చేశారు

### నిరసన వ్యక్తం చేసిన చెవిరెడ్డి సతీమణి, పార్టీ శ్రేణులు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. అంభేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని చంద్రగిరిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు కార్యకర్తలు రోడ్డెక్కారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టును వ్యతిరేఖిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చెవిరెడ్డిని వెంటనే విడుదల చేయాలి.. చెవిరెడ్డిపై కూటమి ప్రభుత్వం కుట్రలు.. సిగ్గో..సిగ్గు.. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. జైజగన్.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అప్రజాస్వామికంగా చెవిరెడ్డిని అరెస్టు చేయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని, ఆయన ఈ కేసులకు భయపడే వ్యక్తి కాదన్న విషయం పోలీసులు, ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జైలుకు వెళుతున్నామని తెలిసినా చెవిరెడ్డి సిట్ అధికారులపై మీడియా ముందు ఆరోపణలు చేయడంతో ఆయన కుమారునిపై కేసు పెట్టి నోరుమూయించే ప్రయత్నం చేశారన్నారు. అయినా సరే సిట్ అధికారులు చేసిన తప్పులను బయటపెట్టిన చెవిరెడ్డి చివర వరకు పోరాటం సాగించారన్నారు. చివరకు విమానాశ్రయంలో అరెస్టు చేసి విజయవాడకు తీసుకువెళ్లి జైలుకు తరలిస్తున్నా సరే చెవిరెడ్డి సిట్ అధికారుల అరాచకాలు, అక్రమాలను మీడియా ముందు పెట్టారన్నారు. చెవిరెడ్డిని ఎవ్వరు ఏమీ చేయలేరని, ఆయన జైలు నుంచి వచ్చేంత వరకు ఆ కుటుంబానికి తాము అండగా నిలబడతామన్నారు. చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబం వుంటే పట్టు కోల్పోతామన్న భయంతోనే వారిని అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంకు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ కార్మిక శాఖ మంత్రి



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చా. ఆ దేవదేవుని ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని, సంక్షేమ పథకాలు అమలు కావాలని శ్రీవారిని ప్రార్థించా.ఇందిరమ్మ ఇల్లుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.ఇందిరమ్మ పక్క ఇళ్లలు కట్టిస్తే 12 ఏళ్ల తెలంగాణ ప్రజల కల నెరవేరుతుంది.రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, సన్నబియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.

## వరమునికి శ్రద్ధాంజలి ఘటించిన దేవస్థానం మాజీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అల్లం వర ముని అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుమారులు రాఘవులు, గణేష్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, తదితరులు సంతాపం తెలియజేశారు.

## వ్యభిచార గృహంపై దాడి : ఏడుగురు అరెస్ట్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణం 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ కాలనీ బీ-క్రాస్‌లోని ఒక ఇంటిని అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీనిపై ఒక టవ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ డీఎస్పీ సాయినాథ్ ఆదేశాల మేరకు సంబంధిత ఇంటిపై దాడి నిర్వహించారు. ఈ తనిఖీలో నిర్వాహకురాలిని తో పాటు ఇద్దరు మహిళలు, నలుగురు విటులు కూడా అక్కడ వ్యభిచార చర్యలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయిందని వారందరినీ అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడులలో రెండవ పట్టణ ఎస్సై సుగుణ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోలా విశాలాక్ష్మి జన్మదినం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలక్ష్మి జన్మదినం వేడుకలు గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి పట్టణం తుఫాన్ సెంటర్‌లో సీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు వారి మిత్ర బృందం సహకారంతో స్త్రీలకు పసుపు. కుంకుమ, గాజులు, చీరలు, స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శిలు పుణ్యం ఢిల్లీ కుమార్, మద్దు వాసు యాదవ్, తుపాకుల చిన్నబ్బ, వెంకటేష్ పాల్గొన్నారు.

## జ్యూస్ ఫ్యాక్టరీ తనిఖీ చేసిన తహశీల్దార్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం అన్నూరు పంచాయతీ ఏబిసి ఫ్రూట్స్ అన్నూర్ యూనిట్ 4 జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద మామిడి రైతుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జ్యూస్ ఫ్యాక్టరీని కార్వేటినగరం మండల తాహశీల్దార్ నాగరాజు, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు నాగేశ్వరరాజు తనిఖీ నిర్వహించారు. అనంతరం జ్యూస్ ఫ్యాక్టరీ మేనేజర్ వెంకటేష్‌తో, రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వరుస క్రమంలో టోకన్ తీసుకోవాలని కోరాడు. రైతులు క్యూ పద్ధతిలో తీసుకుని వెళ్లాలని రైతులను కోరారు. పక్వానికి వచ్చిన కాయలు మాత్రం కోసి తీసుకుని రావలెనని రైతులకు తెలియజేయడమైనది, అందరు రైతులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ పూర్తి సామర్థ్యంతో క్రషింగ్ చేసి రైతుల్ని ఆదుకోవాలని కోరినారు, టన్నుకు ప్రభుత్వం 4000 రూపాయలు రాయతి ప్రకటించింది దాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ట్రాక్టర్లో ఐదు టన్నులు తీసుకువచ్చిన రైతుకు ప్రభుత్వం తరఫున 20000 రూపాయలు వస్తుంది కావున రైతులు సమన్వయం పాటించి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు.



## కుప్పంలో గూండాలను రౌడీ షీటర్‌లను పెంచి పోషిస్తు అల్లర్లు సృష్టిస్తున్న వైసీపీ ఇన్చార్జి భరత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రశాంతమైన కుప్పం నియోజకవర్గంలో వైసీపీ దౌర్జన్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని,వైసీపీ ఇన్చార్జి భరత్ గూండాలను రౌడీ షీటర్‌లను పెంచి పోషిస్తు అల్లర్లు సృష్టిస్తున్నారనీ మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు మండిపడ్డారు. గురువారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి భరత్ స్థానికంగా గూండాలను, రౌడీ షీటర్‌లను పెంచి పోషిస్తూ అల్లర్లు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీ కార్యకర్త నజ్మా దాడి జరిగి 24 గంటలు పూర్తి అవుతున్న ఇంతవరకు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి నోరు తెరవక పోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. మహిళపై దాడి చేసిన రౌడీ షీటర్ వైసీపీ కోఆప్షన్ మెంబర్ అక్తర్ ను వెనకేసుకొస్తున్న భరత్ కుప్పం ప్రజలకు, మహిళలుకు ఏమి సమాధానం చెబుతారని వారు ప్రశ్నించారు.దాడికి పాల్పడ్డ వ్యక్తిని వెంటనే వైసీపీ నుంచి సస్పెండ్ చేసి, మహిళలకు న్యాయం చేయాలని,రౌడీ షీటర్ లతో వీడియోలు పెట్టించినంత మాత్రాన నిజం అబద్ధంగా మారిపోదన్నారు. తెదేపా నాయకులపై అసత్య ఆరోపణలు మాని, వైసిపి నాయకులు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు నజ్మా భర్త అమ్జత్, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ గఫార్, మండల మహిళా అధ్యక్షురాలు వసంతమ్మ, రాగిమాణుమిట్ట రిగ్జ్ వాన్, గౌస్, యూనిట్ ఇన్చార్జి శివకుమార్, నాయకులు మహేంద్ర, రామచంద్ర, సాంబశివం ధనశేఖర్, సంతోష్, అశోక్, పార్థసారథి, మురళి, హైదర్ వలి మొదలైన వారు పాల్గొన్నారు.

**వైసీపీ నేతల దౌర్జన్యాలను అడ్డుకుంటాం:** మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ కుప్పంలో వైసీపీ అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, సహించే ప్రసక్తేలేదని టీడీపీ నాయకులు మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ప్రశాంతమైన ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో వైసీపీ నాయకుల ఆగడాలను, దౌర్జన్యాలును ప్రజలు గమనిస్తున్నారన్నారనీ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వీటికి త్వరలో బుద్ధి చెబుతారన్నారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

**- రూ.6 లక్షల జరిమానా**

**- తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 74/2017 కేసులో ఒక ముద్దాయి అరెస్టయ్యాడు. ఇతను తమిళనాడుకు చెందిన పరమన్ అన్బు కాగా, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ కరకంబాడీ ఫారెస్ట్ బీటు, కృష్ణాపురం సెక్షన్ తిరుపతిలో పట్టుబడ్డాడు. ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో ఎన్ఎస్యు విద్యార్థికి రెండవ స్థానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం(ఎన్ఎస్యు)లోని యోగా విజ్ఞాన విభాగం నుండి యోగా థెరపీలో ఎం.ఎస్సీ (2వ సంవత్సరం) చదువుతున్న శ్రీ రామ చంద్ర శ్రీకాంత్ ఈనెల 17న కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నంలోని డాన్ బాస్కో పాఠశాలలో జరిగిన ప్రతిష్టాత్మక యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలో 2వ స్థానాన్ని పొందడం జరిగింది.ఈ రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ బహుమతి పొందడం ద్వారా విశ్వవిద్యాలయానికి కీర్తిని తెచ్చిపెట్టడం జరిగింది. గురువారం విశ్వవిద్యాలయంలోని వి.సి చాంబర్ నందు గౌరవనీయ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ శ్రీ కె.వి. నారాయణరావు, యోగా విజ్ఞాన విభాగాధిపతి డా.తపన్ కుమార్ ఘడై, యోగా విభాగం అధ్యాపకులు డా.ఆర్.లక్ష్మీనారాయణ, డా.అజయ్, సిబ్బందితో కలిసి తమ అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీ రామ చంద్ర శ్రీకాంత్ సాధించిన అద్భుతమైన విజయానికి యూనివర్సిటీ సిబ్బంది,అధ్యాపకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం విశ్వవిద్యాలయానికి ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య జీవన విధానానికి.. యోగాభ్యాసం సరైన విధానం



**తిరుపతిఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** శారీరకంగా, మానసికంగా ఆరోగ్యజీవనానికి యోగా భ్యాసం సరైనవిధానమని ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 21న వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహిం చనున్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ నేచురోపతి, పూనా, ఆయుష మంత్రిత్వ శాఖల తరపున అకాడమి ఆఫ్ గాంధి యన్ స్టడీస్,పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము సంయంక్తంగా యోగా సంగమమును ఉపకులపతి ఆచార్య ఉమ,రిజిస్ట్రార్ రజని, ఎజియస్ గోపాలకృష్ణ మూర్తిల సమక్షంలో నిర్వహించినున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మహిళా యూనివర్సిటీలోని గాంధీ స్క్వేర్ దగ్గర మహిళా వర్సిటీ వైస్ ఛాన్నర్ ప్రొఫెసర్ వి.ఉమ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజిని,ఈజీఎస్ గోపాలకృష్ణమూర్తి మరియు డీన్ లు యోగా డే పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.21వ తేదీ ఉదయం 6:30 సమయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి పూణే, అకాడమీ ఆఫ్ గాంధీ ఎన్ స్టడీస్, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వారు ఈ కార్యక్ర మాన్ని భారీ ఎత్తున సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొంటున్నారు.

## పేకాట స్థావరంపై దాడి ... 11 మంది అరెస్ట్ : రూ.4వేల నగదు స్వాధీనం



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక సంతపేట నందు గురువారం మధ్యాహ్నం ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న వారిని రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో భాగంగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇంచార్జి సీ ఐ మహేశ్వర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముందుగా రాబడిన రహస్య సమాచారం మేరకు అక్కడికి చేరుకొని తనిఖీ చేయగా 11 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారి అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 40,000 నగదు స్వాధీనం వారిని విచారించగా, శ్యామ్ అనే వ్యక్తి ఒక గృహాన్ని అద్దెకి తీసుకుని పేకాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకుడు శ్యామ్‌ని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ దాడిలో టూ టౌన్ ఎస్ఐ సుగుణ, సిబ్బంది బాబు, రాజేష్, వెంకటేష్, వన్ టౌన్ సిబ్బంది మునుస్వామి, నరేష్, బాలాజీ, జనార్ధన్, హాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కంగుంది గ్రామంలో మహిళ ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సుచరిత, పీడీగా విధులు నిర్వహిస్తున్న రెడ్డిశ్రీవాణి ఇద్దరు బదిలీ అయినట్టు తెలిపారు. ఇందులో ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి జిల్లా కాళహస్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా, పీడీ అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ అయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ విధి నిర్వహణలో కంగుంది పాఠశాల విద్యార్థులకు అందించిన సేవలను, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు, రమణ, బాలచంద్ర నాయక్, మనోహర్, లావణ్య కుమారి, భవాని, సి ఆర్ పి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టు నియోజకవర్గ జనసేన నాయకుల ఆత్మీయ కలయిక



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేయాలని,ఇదే విషయంపై చర్చించడానికి గురువారం ఉదయం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. దీనిపై అతి త్వరలో మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని జనసేన నాయకులు తెలిపారు. ఒ ప్రైవేట్ హోటల్లో సమావేశం ఏర్పాటు చేసి అందులో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీలు ఏపీ శివయ్య, నెహ్రూ రాయల్,జిల్లా నాయకులు ఎం మహేష్ స్వేరో, యాదమరి మండల అధ్యక్షులు కుమార్,పూతలపట్టు మండల అధ్యక్షులు మనోహర్, బంగారుపాళ్యం జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్, తవణంపల్లి జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు (చిన్న) సెక్రటరీ ఉదయ్ కుమార్, కిషోర్ రాయల్, చంద్రబాబు, ఢిల్లీ సుల్తాన్,అజిత్ శ్రీరాముల, ప్రభాకర్, బబ్లూ, పవన్ బోయపాటి, యువరాజ్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వధూవరులకు గృహ పరికిరాలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మైనార్టీ నూతన వధూవరులను ఆశీర్వదించి గృహోపకరణాలు మంచము పరుపు బీరువాను ( మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు వైయస్సార్సీపి మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ నూతన వధూవరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గోర, గౌస్ బాష, ఫజల్, అస్లా, నియోజవర్గం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పులి రామచంద్రయ్య, పెరుమాళ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు ఆందోళనకు గురికాకండి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మామిడి రైతులు ఆందోళనకు గురికాకుండా ఉండాలని వెదురుకుప్పం వ్యవసాయాధికారిని వనిత కోరారు. గురువారం మండలంలోని మాంబేడు, టీకేమ్ పురం గ్రామాల్లోని మామిడికాయల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. సమావేశం లో వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ మా మిడి రైతులు తమ పంట పొలాల్లో పరిపక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోసి అందు బాటులో ఉన్న ప్రోసెసింగ్ యూనిట్కు తరలించాలని కోరారు. మామిడికాయల కొనుగోలు ధరల యందు ఎటువంటి మార్పులు లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందని, రైతులెవ్వరు ఆందోళనకు గురి కాకుండా ఉండాలని రైతులకు సూచించారు.

## మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఎంపీడీఓ




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం అమ్మపల్లి, కత్తిరిపల్లి, అన్నూరు పంచాయతీలలో ఉదయం 10 గంటల నుండి ఎంపీడీవో చంద్రమౌళి మామిడి పంట రైతుల సమస్యలు మరియు రైతులకు అవగాహన కల్పించుటకు గాను గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటుచేశారు. రైతులు మామిడి కాయలు కోతలు, ఫ్యాక్టరీలతో సమన్వయము మొదలగు విషయములను వివరించారు.అలాగే అన్నూరు వద్ద గల ఏ బి సి మామిడి జూస్ ఫ్యాక్టరీని సందర్శించి రైతుల వివరములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి హేమలత వీఆర్వోలు సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## యోగాయే ఆరోగ్య రక్ష

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యోగానిది ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్ష అని స్థానిక అలిపిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ కిషోర్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు యోగాంధ్ర 2025లో భాగంగా "ప్రకాశం మున్సిపల్ పార్కు వాకర్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో అలిపిరి పోలీస్ స్టైషన్ వారి సౌజన్యంతో ప్రకాశం మునిసిపల్ పార్కు అసోసియేషన్ అధ్యక్షుడు గోపీనాథ్ అధ్యక్షతన పతంజలి యోగా మాస్టర్ ప్రభాకర్ శెట్టి, గంగా ధర్ మాస్టర్, రాజేశ్వరి యోగా టీముల ద్వారా ముఖ్యఅతిథిగా అలిపిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ కిషోర్ హాజరై వాకర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్,సభ్యులు మరియు వాకర్స్ అందరూ కలిసి హంపి థియేటర్ నందు యోగాసనాలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా అలిపిరి పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకిశోర్ మాట్లాడుతూ 21వ తేదీన ఇంటర్నేషనల్ యోగా డే ను వైజాగ్ ఆర్కే బీచ్ నందు 5 లక్షల మందితో చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ యోగా డేకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా వస్తున్నారని తెలిపారు. ఈ యోగా కార్యక్రమం కనివిని ఎరగని రీతిలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నందు నమోదు చేయాలననే సంకల్పంతో ప్రజలందరూ పాల్గొనడం జరుగుతోందన్నారు. మనం కూడా ఇక్కడే ఆ రోజున యోగా



చేసి యోగాంధ్ర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు అసోసియేషన్ అధ్యక్షుడు గోపీనాథ్, గౌరవ అధ్యక్షుడు వెంకట రెడ్డి, సెక్రటరీ చంద్రకాంత్, ముఖ్య సలహాదారులైన కొత్తపల్లి మునిరత్నం, కేశవులు, దాసు, దేవి ప్రసాద్ నాయుడు, గురునాథం, ఆర్వీఆర్.శెట్టి, వెంకట ముని, బలరాం రెడ్డి, చిన్ని, వర్మ, జగన్నాధం, శంకరయ్య, ధనపాల్, సుదర్శనం శెట్టి, చిన్నబ్బలు శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించడం జరిగినది.

## మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ : భాను ప్రకాష్ రెడ్డి




**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మనం ఎప్పుడు ఉంటాము ఎప్పుడు పోతాము మనకు తెలియదు. మనం ఉన్నప్పుడు చేసే మంచి పనులే మనల్ని కాపాడుతుందని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకా శ్ రెడ్డి అన్నారు. గురు వారం మండలంలో మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. కే కే వి పురం ఎంపీపీ పాఠశాలలో గురువారం మన సంస్కృతి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి చేయాలని సంకల్పంతో మన సంస్కృతి సేవ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. విజయ్ కుమార్ యూఎస్ఏ సహాయ సహకారాలతో మనసంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో బాలికల హాస్టల్లో వేడినీళ్ల కోసం గీజర్, రెండు టీవీలు దాదాపు లక్ష రూపాయలు వేయంతో ఏర్పాటు చేశారని అలాగే ఈరోజు కూడా ఈ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని , అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మన సంస్కృతి వ్యవస్థాపకు కాయం హరినాథ్ రెడ్డిని కొనియాడారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకుని చదువుకున్న పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకున్న రావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మన సంస్కృతి ట్రస్ట్ సభ్యులు జయరాం, మునయ్య, చండీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రిని అభినందించిన మాజీ మంత్రి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రిగ గడ్డం వివేక్ వెంకట స్వామిను టిడిపి నాయకులు మాజీ మంత్రి పరసారత్నం అభినందించారు. గురువారం తిరుపతికి విచ్చేసిన మంత్రి గడ్డం వివేకును తిరుమల దర్శనాదం అనంతరం మాజీ మంత్రి పరసారత్నం గృహానికి విచ్చేసిన మంత్రి వివేక్‌ను ఘనంగా స్వాగతించారు. దుస్సాల్వతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఏపీ మాల స్టేట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సెక్రటరీ వెంట్రపాటి శ్రీనివాసులు రావు ,తిరుపతి లోని వివిధ దళిత సంఘాల నాయకులు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి నిరంతరం తాను కృషి చేస్తానని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో దళితులు ఐకమత్యంగా ఉండి ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సూచించారు. దళితుల ఐక్యత దేశ రాష్ట్ర రాజకీయాలను శాసించే విధంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లాపు మధు, పూతలపట్టు ప్రభాకర్, రాజకుమార్, అశోకరత్నం, చేతన్,బాలకృష్ణ పాల్గొన్నారు.

### తల్లికి వందనం పథకం తేదీని పొడిగించండి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట ఆవాజ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా కి అర్జీ సమర్పించారు .ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ నాయకులు పి. హలీంమ్ ఖాన్ మాట్లాడుతూ నాయుడుపేట మండలం లో నిరుపేదలు చాలామంది తల్లికి వందనం వస్తే తమ పిల్లలను పాఠశాలలలో చేర్చడానికై ఎదురుచూస్తున్న తరుణంలో ప్రభుత్వం తల్లికి వందనం అవకతవకల వల్ల చాలామందికి అమౌంట్ వస్తుందని ఎదురుచూస్తున్న నిరుపేదలు అనార్హుల వేటు పడటంతో వారు సచివాలయాలు వద్ద బారులు తీరుతున్నారని సచివాలయ సిబ్బందికి సకాలంలో చేసి అందించే టైమింగ్ లేకపోవడంతో అందు వల్ల ప్రభుత్వం ఇచ్చిన గడువును పొడిగించవలసిందిగా నాయుడుపేట అవాజ్ పట్టణ కమిటీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు షేక్.ఖాదర్ భాయ్ , షేక్.అబ్దుల్లా, ఉస్మాన్ అబ్దుల్ గని బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ట్యాబ్లు పంపిణీ చేసిన చల్లా రామచంద్ర రెడ్డి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి స్వయం సహాయక సంఘాలకు గురువారం ట్యాబ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా చల్లా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నో కొత్త ప్రోగ్రాం లు తీసుకొస్తున్నారని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని సంఘ సభ్యులకు మీరు రెస్పాన్స్ గా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రివర్యులు దాదాపు 35 వేల రూపాయల విలువగల ట్యాబ్ లను అందించారన్నారు గత ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న ఒక్కరికి మాత్రమే అమ్మ వడి వచ్చేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నఅంతా మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు జమ చేశారన్నారు ఈ కార్యక్రమంలో తల్లికి వందనము లో లబ్ధి పొందిన తల్లులు చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు అలాగే మున్సిపల్ కార్మికులు తమకు వేతనం పెంచాలని పెన్షన్ ఇవ్వాలని చల్లా రామచంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు ఆయన సానుకూలంగా స్పందిస్తూ మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి సిఐ సుబ్బరాయుడు టిడిపి సీనియర్ నాయకులుసి.వి.రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ సుహేల్ భాష రామకృష్ణంరాజు దేశాధి ప్రకాష్ జనసేన నాయకుడు పగడాల రమణ సమీపతి యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ భీమ గాని పల్లి మాజీ సర్పంచ్ రమణ చదల వెంకటరెడ్డి రాంపల్లి వెంకటరమణ వడ్డెర సంఘం సుబ్రహ్మణ్యం పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్ లైన్, మెయిల్ ద్వారా ఫిర్యాదు

**మహిళలు తమ సమస్యలు తెలపడానికి హక్కులను కాపాడుకోవడానికి ఎప్పుడైనా 24 గంటలు హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు**

**జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డా. అర్చన మంజుదార్**

**మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా జాతీయ మహిళా కమిషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది... కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**మహిళలకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్ గా తీసుకొని మహిళా కమిషన్ న్యాయం చూపుతుంది... ఎస్పీ హర్షవర్ధన్ రాజు**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** మహిళల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదారి తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరట్ లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్, మహిళా జన్‌సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్ పి హర్ష వర్ధన్ రాజు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మహిళల భద్రత, వారి హక్కులను కాపాడటం గురించి మాట్లాడుతూ.. మహిళలు రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాధితులు ఏ సమయంలోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. తమ సమస్యలను హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. జిల్లాలో మహిళలకు సంబంధించిన కేసును పరిష్కరించడానికి ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వరకట్నం, సైబర్ నేరాలు, లైంగిక నేరాలు, ఆర్థిక సమస్యలు వంటి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సంబంధించిన చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని త్వరిత గతిన వాటిపైన కూడా యాక్షన్ తీసుకొని తొందరగా పరిష్కారం చూపుతామని తెలిపారు. తిరుపతి జిల్లాకు సంభందించి చాలా కేసులు వచ్చాయనీ వాటికి కూడా వెంటనే పరిష్కరిస్తామన్నారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సంభందించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈరోజు జాతీయ మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్‌కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేశామన్నారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకొని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. జిల్లాలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మహిళా కమిషన్ అప్పటికప్పుడే స్పందిస్తుందన్నారు. మహిళలు తమ సమస్యలను ఏ సమయంలో అయినా హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా తెలపవచ్చని, ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తరపున అడ్మినిస్ట్రేషన్, పోలీస్ శాఖ టేక్ అప్ చేసి విచారణ చేస్తామన్నారు. మహిళల రక్షణ కోసం, వారి సమస్యలను చెప్పుకోవడానికి ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. కమిషన్ ముందే కంటే కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి దృష్టికి వచ్చిన కేసులను విచారణ చేపట్టి వాటిని పరిష్కరించిన యెడల చాలా కేసులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.ఇక్కడికి వచ్చిన ప్రతి మహిళ కూడా తమ సమస్యలకు సంభందించిన గ్రీవెన్స్ లను మహిళా కమిషన్‌కు తెలుపవచ్చు అని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్‌గా తీసుకొని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. కంప్లైంట్ చేసిన వారు మరియు రెస్పాండెన్స్ వారి సమస్యలను నేరుగా తెలుపవచ్చు అన్నారు. జాతీయ కమిషన్, బృందం సమస్యలను విని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా సమస్యలను పరిష్కరించాలి అనే దిశగా అర్జీలదారులకు పరిష్కారం చూపుతారని అలాగే వారికి తొందరగా న్యాయం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లాల పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోఖాయ బేగం మెంబర్, అడ్వకేట్‌లు కంచి శ్యామల, కోమలాదేవి శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంత బాయి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



# వెబ్‌ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదు

**జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో రీ-సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్‌ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన భూ యజమానులకు సంతోషకర సమాచారం. రీ-సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వము నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించియున్నారు. దీనికి గాను కేవలము నామమాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలను గ్రామ సచ్చివాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోనవలసినదిగా కోరుచున్నాము.ఈ సదవకాసమును జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకొని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరుచు న్నాము. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకములైన "అన్నదాత సుఖీభవ" "తల్లికి వందనం" ఇతర ప్రభుత్వ సంక్షేమ పదకములకు అర్హులుగా గుర్తించబడుదురని, అన్నదాత సుఖీభవ" పథకములో ఇబ్బంది వున్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# క్రమం తప్పకుండా శాఖల వారీగా భక్తుల నుండి అభిప్రాయ సేకరణ

**టీటీడీ ఈఓ శ్యామలరావు**



**తిరుమల, మేజర్‌న్యూస్:**

శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానములు అందిస్తున్న సేవలపై క్రమం తప్పకుండా అభిప్రాయ సేకరణ ప్రామాణికంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలరావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయ సేకరణపై వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీవారి దర్శనం, అన్నప్రసాదాలు, వడ పంపిణీ, వసతి, కాలి నడక భక్తులకు అందితున్న సేవలు, లగేజీ, కళ్యాణకట్ట, వైద్యం, పారిశుధ్యం, పరిశుభ్రత, విజిలెన్స్, ట్రాన్స్ ఫోర్ట్ తదితర అంశాలపై భక్తుల నుండి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. శ్రీ మాతృశ్రీ తరిగొండ అన్నప్రసాద భవనంలో పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా అదనపు హాళ్లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సాధ్యాసాద్యాలను పరిశీలించాలని అధికారులను సూచించారు. భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఆలస్యం చేయకుండా క్రమపద్ధతిలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యం, వంట సరుకుల నాణ్యత పరీక్షించేందుకు ఆధునిక పరికరాలను ఉపయోగించి భక్తులకు మరింత రుచికరమైన అన్నప్రసాదాలను అందించాలని కోరారు. వసతి గృహాలలో సకాలంలో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించేందుకు వీలుగా రిసెపక్షన్, ఐటీ విభాగాలు సమన్వయంతో ఎఫ్.ఎమ్. ఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భక్తుల రద్దీ సమయాలలో లడ్డూ కౌంటర్లలో భక్తులకు ఇబ్బంది లేకుండా, ఆలస్యం చేయకుండా లడ్డూలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రద్దీకి తగ్గట్టుగా లడ్డూ కౌంటర్లలో సిబ్బందిని నియమించాలన్నారు. తిరుపతి, తిరుమల ప్రాంతాలలో రవాణా వ్యవస్థ మీద విజిలెన్స్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి నిఘాను మరింత పెంచాలని , కల్యాణకట్టలో విజిలెన్స్ విభాగం, కల్యాణకట్ట విభాగాలు మరింత సమన్వయంతో భక్తులకు సేవలు అందించాలని సూచించాలన్నారు. తిరుమలలో ఉచిత బస్సుల సేవలపై భక్తులకు తెలిసేలా ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇవ్వాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, శ్రీవారి సేవకులను నియమించి అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ ద్వారా అదనపు ఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి పరిపాలనా భవనం నుండి జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళీ కృష్ణ, సీఈ టివి సత్యనారాయణ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|



## గువ్వల రమేష్ రెడ్డి చొరవతో పేద కుటుంబానికి నెరవేరిన ఇంటి కల

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చొరవతో ఇంటి కల నెరవేరింది. మండలంలోని చింతమాకుల పల్లి పంచాయతీ బయపల్లికి చెందిన గంగులప్ప కుటుంబం 2 దశాబ్దాలుగా సొంత ఇంటి కోసం కలవరిస్తోంది. అదే గ్రామానికి ఓ కార్యక్రమ నిమిత్తం వెళ్లిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి గంగులప్ప కుమారుడు ప్రదీప్ కోడలు హేమలు తమకు రెండు దశాబ్దాలుగా ఇల్లు లేదని పూరిగుడిసెలోనే జీవిస్తున్నామని అనడంతో గుండె చెదిరిన గువ్వల రమేష్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారితో సంప్రదింపులు జరిపి వారికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా చేశాడు. తాము అడిగిన వెంటనే చిరకాల స్వప్నమైన పక్కా ఇల్లు మంజూరు చేయించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి ఆ నిరుపేద కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. పార్టీలు మారిన పాలకులు మారిన ఇప్పటివరకు ఆ ఇంటికి పక్కా ఇల్లు మంజూరు కాలేదని టిడిపి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తర్వాత ఇల్లు మంజూరు చేసినందుకు గ్రామస్తులందరూ నాయకుడంటే ఇలా ఉండాలి అనుకోవడం వినిపించింది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలోపట్టణం లోని ప్రజలు స్వచ్ఛందంగా ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా రాహుల్ గాంధీజన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి/రేణిగుంట, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు రేణిగుంట పట్టణంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్ ఏర్పాటు చేసినటువంటి రాహుల్ గాంధీ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్‌కు విశేష స్పందన

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఎంఎన్ ఆసుపత్రి చెన్నై వారిచే జరిగిన ఈ శిబిరంలో మొత్తం 35 మంది హాజరుకాగా 12 మంది ఆపరేషన్కు ఎంపికైనట్లు వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు రహంతుల్లా ఖాన్ ఎంఎన్ ఆసుపత్రి స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీజన్మదిన వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భారతదేశ పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ భారతదేశ సమగ్ర అభివృద్ధికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతైనా అవసరమని అన్నారు. జీవితంలో ఊహించని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మేరు శిఖరంలా నిలబడ్డారని కొనియాడారు. దేశ సమగ్రత, సమైక్యతతో పాటుగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు పేద, బడుగు, బలహీన వర్గాలకు అందాలంటే అది రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్ళ దేశ అభ్యున్నతికి ప్రగతికి దోహదపడే శక్తి సామర్ధ్యాలు కడిగి ఉండాలని ఆకాంక్షించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వానికి దేశ ప్రజలు ముఖ్యంగా మేధావులు, విద్యార్థులు, యువత అండగా నిలవాలని పిలుపునిచ్చారు. లౌకిక భారత దేశంలో మతోన్మాద శక్తులకు స్థానం లేదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే దిశగా రాహుల్ గాంధీ చేస్తున్న ప్రయత్నానికి యావత్ ప్రజలు అండగా నిలవాలని తెలియజేశారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మరియు భారత్ జోడో న్యాయ్ యాత్రలను నిర్వహించి దేశ ప్రజలను ఒక్క తాటిపైకి తెచ్చారని తెలిపారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజక వర్గం నుండి గెలిచి ప్రతిపక్ష నాయకుడిగా నామినేట్ అయ్యారని దేశం కోసం ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి, విద్య, ఉపాధి మహిళా సాధికారత వంటి అంశాలపై దృష్టి సారించి ఆదిశగా ప్రజలను చైతన్య వంతం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో యవతను భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. డిసీసీ ఉపాధ్యక్షుడు కళందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించిన రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో 20 శాతం పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 6,000 చొప్పున హామీ ఇస్తున్న కనీస ఆదాయ హామీ పథకాన్ని ప్రకటించారని తెలిజేశారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న కృతనిశ్చయంతో ఉన్నారని ఆయనకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి సుప్రజ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, శివకుమార్, రెడ్డిపల్లి రమేష్, కార్యదర్శి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి తవన్ కళ్యాణ్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు సలీముల్లా, కార్యవర్గ సభ్యుడు ఎం వాసు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు

**- మిఠాయిలు పంచిపెట్టిన కాంగ్రెస్ నేత యార్లపల్లి గోపి గౌడ్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతి లో రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నగర మాజీ అధ్యక్షులు యార్లపల్లి గోపి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం ఎదుట కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి గౌడ్ మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం అమలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వ్యతిరేకిస్తూ. ఏ విధంగా రాహుల్ గాంధీ గారు ఉద్యమ ఫలితమే జన గణ కులగణ ..2029కి దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు అండదండగా ఉండి పార్టీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. అడ్వకేట్ రవి. మించల తేజవతి. సమీనుల్లా. వీర మోహన్. కుమార్ గౌడ్ శ్రీనాథ్ గౌడ్. రమేష్. బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 49 వవారం శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, జ్యోతీ రామ్, సురేష్, వెంకట రమణ యాదవ్, లక్ష్మి, రాజ్యు లక్ష్మి, మాలతి, దినేష్, ఉదయ్, సాయి, వినోద్, అశోక్, బి యస్ యస్ దుమ్ము రాయల్, బి యస్ యస్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాపై గోడపత్రిక ఆవిష్కరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తిర పల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేసిన సిబ్బంది డయేరియా ప్రోగ్రాం సంబంధిత వాల్ పోస్టర్స్ వైద్య అధికారి హేమశ్రీ ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రంలో జనాభా లెక్కల దామాషా ప్రకారం కులగణన జరగాలి

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కేవలం రెండు అగ్రకులాలకు చెందిన వారే రాజ్యాధికారం చేజిక్కించుకొని సాగిస్తున్నారని, మిగిలిన ఎస్సీ బీసీ మైనారిటీ కులాలకు చెందినవారు జనాభా లెక్కల ప్రకారం అధిక శాతం ఉన్న రాజకీయ పరంగా ఎదగలేకపోతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని కుల గణన జరగాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణ చంద్ర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి కుల గణన సర్వే చేపట్టిందని ఆయన వాటిని బహిర్గతం చేయలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం అన్యాయం అన్నారు. కేవలం రెడ్లు,కమ్మ కులాల చెందిన స్వర్గం వారే రాజ్యాధికారులోకి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కుల అజ్ఞాన జరిగేంతవరకు నన్ను చౌక్కాలు ద్వారా పోరాటాలు సాగిస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో టి. గోపాల్, పరం జ్యోతి పాల్గొన్నారు.




## మాలల హక్కుల కోసం యుద్ధానికి సిద్ధం

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాల్లో మాలల సంక్షేమం అభివృద్ధి హక్కుల సాధన కోసం ఎంతటి యుద్ధా నికి అయినా తాను సిద్ధంగా ఉన్నానని తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ స్పష్టం చేశారు శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చిన ఆయన స్థానిక ఎస్వి నగర్ లోని మారుతి నగర్‌లోని మాజీ మంత్రి పరసారత్నం నివాసంలో గురువారం మధ్యాహ్నం విందు స్వీకరించారు. వివిధ దళిత సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ మాలలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు తెలంగాణలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగిందన్నారు. మాల, మాదిగల మధ్య వివాదం రగులుతోందని మంత్రి పదవి వచ్చే సమయంలో ఇలాంటి నిర్ణయాలు వద్దని మాలలు హక్కుల కోసం సభలు పెట్టవద్దని తనకు అనేకమంది సూచించారని తెలిపారు. ఆ సమయంలో తన తండ్రి గుడిసెల వెంకటస్వామి చెప్పిన మాటలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. రిస్కు తీసు కుంటేనే నాయకత్వం వస్తుందని రిస్క్ లేకుండా నాయకుడు కాలేడనే చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యూనివర్సిటీ మాజీ పాలకమండలి సభ్యులు మల్లారపు మధు, రిపబ్లికేన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధానకార్యదర్శి పి అంజయ్య, ఆంధ్రప్రదేశ్ మాలల గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం పబ్లిసిటీ సెక్రటరీ శ్రీనివాసులు, రైల్వే కోడూరు టిడిపి నాయకుల అజయ్ ప్రతాప్, టీటీడీ ఉద్యోగ సంఘం నాయకులు ప్రసాదరావు, భాస్కర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధనశేఖర్, రిటైర్డ్ జడ్జి గుర్రప్ప, సూళ్లూరుపేట టిడిపి నాయకులు సతీష్ చంద్ర, జ్ఞాన శేఖర్, ఎస్వీ మెడికల్ కళాశాల ఉద్యోగ సంఘం నాయకుడు కుర్ర కాలువ మురళి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబుర్ సింధుజ, శాలివాహన తిరుపతి పార్లమెంటు సాధికార సమితి ప్రధాన కార్యదర్శి ఆమదాల తులసీదాస్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు దుర్గ సముద్రం శివరాజ్, ఏపీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జగదీష్, పద్మనాభం కళాకారులు హరినాథ్, రామచంద్రారెడ్డి, ధర్మయ్య, రెడ్డప్ప, మిమిక్రీ విజయ్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



## జాతి నాయకుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించండి

**చౌడేపల్లిరూరల్, మేజర్ న్యూస్:** జాతి నాయకుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని జిల్లా ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ యాదవ్ తహసిల్దార్ పార్వతిని కోరారు. నూతనంగా వచ్చిన రెవెన్యూ అధికారి పార్వతిని మర్యాదపూర్వ కంగా కలిసిన ఆయన విగ్రహాల కోసం స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. చౌడేపల్లి మండల కేంద్రం చౌడేపల్లి నందు ప్రధాన కూడలి బస్టాండులో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు స్థాపించ డానికి అదేవిధంగా మండలంలో 29 ఏ చింతమకులపల్లి కూడలియందు, కాగతి గ్రామ పంచాయతీ, పెద్దూరు కూడలిలో, అలాగే దిగువపల్లి గ్రామపంచాయతీ, కొలింపల్లి కూడలి యందు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల స్థాపన కొరకు స్థలం కేటాయించవలసింది రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు సురేష్, కార్తీక్ పాల్గొనడం జరిగింది.



## పల్లం పాఠశాలను సందర్శించిన శ్రీలంక ప్రతినిధులు

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** భారతదేశంలో విద్యావ్యవస్థను అభ్యసించడానికి శ్రీలంక దేశం ప్రతినిధులు 45 మంది విద్యావేత్తలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో బోధన విధానాన్ని, ఉపాధ్యాయులు పనితీరును, పాఠశాలలో అమలవుతున్న బోధనాపద్ధతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలియజేశారు. పాఠశాలలో ప్రభుత్వ. ప్రైవేటు వ్యక్తులచే సమకూర్చబడిన వసతులను పరిశీలించి సంతోషం వ్యక్తంచేశారు. ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో పనిచేయుచున్న పాఠశాలల్లో విద్యా విధానాన్ని వివరించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రతిభను చూసి ప్రశంసించారు. శ్రీలంక ప్రతినిధులు మహేందర్ ఫెరారీలు భారతదేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందని ప్రభుత్వ సహకారం బాగుందని, పాఠశాల అభివృద్ధిలో పల్లం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాను అభివృద్ధి చేయడం బాగుందని ప్రశంశించారు.

## మాజీ ఎంపీ నెలవల సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే విజయశ్రీ కృషి

### టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తన తండ్రి మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో ఆయన అందిస్తున్న సూచనలు,సలహాల తోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ల సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇప్పటికే 251 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారని తెలియజేశారు. నియోజకవర్గ తొలి మహిళ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తన తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో నడుస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమానికి బాటలు వేస్తున్నారని కొనియాడారు.ఏడాది పాలనలో నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి పనిలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజయం సాధించారని తెలిపారు. సూళ్లూరుపేట పట్టణంలో జరిగిన పక్షుల పండుగ తోపాటు నాయుడుపేట స్వర్ణముఖి నది ఏటి పండుగలను విజయవంతంగా నిర్వహించారు అని తెలిపారు. అలాగే 8 ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన హజరత్ అమీర్ షావలి గందోత్సవాన్ని ఇరు వర్గాలతో చర్చించి తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉరుసు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పట్టణ ప్రజలను అబ్బుర పరిచారని అన్నారు.అలాగే ఈనెల 21వ తేదీ జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయడం కోసం అధికారులను సమయత్వం చేస్తూ నియోజక వర్గంలోని పలుచోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రతి శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించి, తనకు అందిన సమస్యల అర్జీలను అధికారుల దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకోవడం కోసం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట, గుడ్ మార్నింగ్ నాయుడుపేట కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచిస్తున్నారని, మహిళా ఎమ్మెల్యేగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకొని అక్కడకక్కడే పరిష్కరించేలా అధికారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తండ్రి బాటలో నడుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూటమి నాయకులందరినీ కలుపుకొని పోతూ వారందరి సహకారంతో సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తెలిసిందేందుకు తన వంతు కృషి చేస్తున్నారని టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి తెలియజేశారు.

## మానసిక వికలాంగుల పథకాలపై అవగాహన

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మానసిక వికలాంగులకు న్యాయపరమైన సేవలు చికిత్స ,పునరావాసం , ఆర్థికపరమైన పథకాల పై వైద్య సిబ్బందికి జిల్లా వైద్యారోగ్య శాఖ కేంద్రంలో గురువారం చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ భారతి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లీగల్ సెల్ అథారిటీస్ భారతి మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలు, అవసరమైన వారికి ఆర్థిక సహాయం పునరావాస కేంద్రాలకు తరలించుట , హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం డిఎంహెచ్వో మాట్లాడుతూ మేనరికపు వివాహాలపై, జరిగే అనర్థాలపై మానసిక సమస్యలను వివరించారు. మానసిక వ్యాధిగ్రస్తులకు ఎన్టీఆర్ భరోసా ద్వారా 6000 రూ"లు పెన్షన్ ఇవ్వబడుతుందన్నారు. డిసిహెచ్ఎస్ పద్మాంజలి మాట్లాడుతూ గర్భవతి కాలంలో ప్రతి ఒక్కరు మానసిక పరీక్షలు చేయించుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో వచ్చే మనషిక రుగ్మతల గురించి గ్రామీణ ప్రాంతాల్లో విపులంగా అవగాహన కల్పించాలని,డాక్టర్ఉష శ్రీ మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే లోపాల గుర్చి వివరించారు. డాక్టర్ లత మాట్లాడుతూ గర్భస్థ సమయంలో బాలింత సమయంలో ఎలాంటి మానసిక ఆందోళనకు గురికాకుండా మంచి పోషకాహారం తీసుకుంటూ మానసిక ప్రశాంతతతో ఉండాలన్నారు. సిడిపిఓ శ్యామల మాట్లాడుతూ అంగన్వాడీల నందు మానసిక సమస్యల పిల్లలను గుర్తించి సమస్యల నివృత్తికై మెంటలీ రిహాబిలిటేషన్ సెంటర్కు పంపుతున్నామన్నారు. కావున గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు తమ పరిధి నందు మానసిక సమస్యలున్న పిల్లలను గుర్తించి రిహాబిటేషన్ సెంటర్కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి, యూపీ హెచ్ సి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైసిపి ఉనికి కోసమే జగన్ పలనాడు పర్యటన

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసమే పలనాడు పర్యటన చేశారే తప్పా, ప్రజా శ్రేయస్సు కోసం ఏమాత్రం కాదని తెలుగుదేశం పార్టీ నేతలు చెప్పారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్రకోటి సదాశివం, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జగన్మోహన్ రెడ్డి పలనాడు పర్యటన వైసీపీ పార్టీ ఉనికి కోసమే అని ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం కాదని. అక్కడ చనిపోయిన నాగమల్లేశ్వరరావు అనే వైసీపీ కార్యకర్త వైసిపి పార్టీ 2024లో అధికారంలోకి వస్తుందని దాదాపు 5 కోట్ల రూపాయలు బెట్టింగ్ కాషాడని తీరా వైసిపి గోరంగా ఓడిపోయిన తర్వాత అతని దగ్గర బెట్టింగ్ కాసిన వ్యక్తులందరూ బెట్టింగ్ డబ్బులు ఇవ్వాలని వచ్చి ఒత్తిడి చేస్తారని డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో అతను జూన్ 5 పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జూన్ 9వ తేదీ 2024 చనిపోయాడన్నారు. దాదాపు సంవత్సరం తర్వాత జగన్మోహన్ రెడ్డి నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించడానికి డీజే డాన్సులు వేసుకుంటూ అనుమతి లేని వందలాది వాహనాలతో రావడమే కాకుండా ఇద్దరు కార్యకర్తల పనికి కారణమయ్యాడు అంటే దాని అర్థం ఏమిటి..? వైసిపి పార్టీ రాష్ట్రంలో ఉనికిని కోల్పోయిందని ఆ ఉనికిని కాపాడుకోవడం కోసం ఎక్కడ శవం పడిన అక్కడికి జగన్మోహన్ రెడ్డి ఓదార్పు పేరుతో బాల ప్రదర్శనకు దిగుతున్నాడని జగన్మోహన్ రెడ్డి ఎన్ని బల ప్రదర్శనలు చేసిన వైసిపి ఈ రాష్ట్రంలో ఇక 40 సంవత్సరాలు అయినా అధికారంలోకి రాదని ప్రజలు వైసిపి ఐదు సంవత్సరాల పాలనతో విసిగి వేసారి ఆరడుగుల గొయ్యి తీసి వంద అడుగుల లోతు లో పాతి పెట్టేసారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలో శరవేగంగా ముందుకు వెళుతుందని దీన్ని చూసి ఓర్వలేని వైసిపి 2029లో అధికారంలోకి వస్తాం వచ్చిన వెంటనే రప రఫా మనీ ఎదురొచ్చిన అందరిని గొంతులు కోసుకుంటూ వెళతామని అడ్డొచ్చిన వారిని తొక్కుకుంటూ వెళ్తామని సాక్షాత్ మాజీ ముఖ్యమంత్రి ముందు ఫ్లెక్సీలు ప్రదర్శించారు. అంటే వైసిపి నాయకుడు కార్యకర్తల మానసిక స్థితి ఏమిటో అర్థం అవుతోందని అందుకే రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వారు తెలియజేశారు . సొంత చెల్లి తల్లి టెలిఫోన్ కూడా టాపింగ్ చేశారు అంటే వీరికి బంధుత్వాలు బంధాలు ఏమాత్రం లెక్క లేదు అని అర్థమవుతుందని ఇలాంటి నాయకుడు ఈ రాష్ట్రానికి అవసరం లేదని ప్రజలు ముక్తకంఠంతో తీర్పు ఇచ్చారని ఈ తీర్పు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థిరస్థాయిగా ఉంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరాటి చంద్ర, విశ్వనాథం. సుబ్బు యాదవ్. జగ్గా. ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలోని 5508 ప్రదేశాలలో ఈనెల 21 వ తేదీన ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి యోగేంద్ర కార్యక్రమాలపై ముందుస్తు ఏర్పాట్లపై జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు . జిల్లాలో జిల్లా యోగేంద్ర కార్యక్రమాలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు చేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లందరికీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారన్నారు. ఆ ప్రకారం జిల్లాలోని 5508 ప్రదేశాలలో ఈనెల 21వ తేదీన ప్రభుత్వం నిర్దేశించిన యోగా ప్రోటోకాల్ ను నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో యోగా కార్యక్రమం తప్పనిసరిగా జరగాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో, శిక్షణా తరగతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. గుర్తించిన యోగ నిర్వహణ ప్రదేశాల వద్ద వేదిక, కార్పెట్, పి ఏ సిస్టం, బ్యానర్లు సిద్ధం చేసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రథమ చికిత్స కోసం వైద్య శిబిరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. యోగా కార్యక్రమం నిర్వహించిన తర్వాత అందుకు సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా చాలామంది ఒకరు ఇద్దరు యోగ చేస్తున్న ఫోటోలను అప్లోడ్ చేస్తున్నారని అలా కాకుండా యోగాలో పాల్గొన్న వారందరి ఫోటో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

## కంచర్ల రామయ్యకు ఘన నివాళులు



**కుప్పం, మేజర్ న్యూస్ :** ప్రకాశం జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల రామయ్యకు కుప్పం టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి అయినా కంచర్ల రామయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. హైదరాబాద్ నగరంలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం తుది శ్వాస విడిచినట్టు తెలిపారు. ఆయన మరణ వార్త అందుకున్న కుప్పం టిడిపి నాయకులు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నందు సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ, ఆయనకు ఆత్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, కడా కమిటీ సభ్యులు సతీష్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, నాయకులు గోపీనాథ్, ఆర్ముగం, వేణు తదితరులు పాల్గొన్నారు.

## చిలకా మహాలక్ష్మీ గుడి నిర్మాణానికి సహకరించండి

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తో నిర్మాణ కమిటీ.**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం తూర్పు భాగంలో వెలసిన చిలకా మహాలక్ష్మి గుడి నిర్మాణం కమిటీ శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా చిలకా మహాలక్ష్మి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుడి నిర్మాణానికి అన్ని విధాలా సహకరిస్తానని నిర్మాణ కమిటీకి హామీ ఇచ్చారు.

## క్రీడాకారులను అభినందించిన టిడిపి బీసీ సెల్ నేత జగన్నాథం...

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరంలోని శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ చెందిన క్రీడాకారులను తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం అభినందించారు. గురువారం శివ జ్యోతి నగర్ లోని బ్యాట్మెంటన్ అకాడమీలో క్రీడాకారులు బ్యాట్మెంటన్ లో కోచ్ కృష్ణయ్య పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. అండర్ 13 సింగిల్స్ లో సిల్వర్ మెడల్ ఎస్ లిఖిత్ కృష్ణ కైవసం చేసుకున్నారు. అండర్ 13 డబుల్స్ విభాగంలో మహిత్ రెడ్డి మరియు కృతిక్ లు విజయం సాధించారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నేత జగన్నాథం చేతుల మీదుగా బహుమతులను, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోహిత్ ఓంకార్, తేజేష్, మహేష్ పెరుమాళ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## తోతాపురి మామిడి రైతులకు తక్కువ ధర చెల్లించే రాంపు దారులపై చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



**పాకాల, మేజర్ న్యూస్ :** తోతాపురి మామిడి రైతులకు తక్కువ ధర చెల్లించే రాంపు దారులపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ రాంపు దారులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం దామల్ చెరువు వద్ద గల రాంపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపుల వద్ద ఉన్న రైతులతో ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. రాంపుదారులు తమ వద్ద నుంచి కేజీ మూడు రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే రైతుల వద్ద ఫిర్యాదు తీసుకొని రాంపుదారులపై పోలీస్ కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అక్కడే ఉన్న సి ఐ ని ఆదేశించారు.అంతేకాక తానే దగ్గరుండి ఫిర్యాదును రాయించి జిల్లా కలెక్టర్ రైతులతో సంతకం చేయించారు. వెంటనే సోలాపూర్ రాంపుదారిపై దారునిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ఇకపై ఏ ర్యాంపుదారుడు కూడా కనీసం నాలుగు రూపాయలు కి తగ్గకుండా తోతాపురి మామిడి కాయలను కొనుగోలు చేయాలని అలా చేయకుంటే వారి రాంపులను సీజ్ చేసి కేసులు బుక్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రాంపు వద్ద విఆర్వోలను పోలీస్ కానిస్టేబుల్ ను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు. అనంతరం దామల చెరువులోని జి ఎస్ కే సి ఎం ఎన్ రాంపును పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులు రాంపుదారుడు కొంతమంది ట్రేడర్స్ తో కలిసి సిండికేట్ గా మారి టన్నుకు 25 కేజీలచొప్పున సూట్ ను కూడా రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరు కూడా రైతుల నుంచి సూట్ ను వసూలు చేయరాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాంపు నుండి నేటి ఉదయం మామిడికాయలను తోలిన రైతు ఎం భాస్కర్ రెడ్డితో జిల్లా కలెక్టర్ ఫోన్ లో మాట్లాడి ఏ ధరకు మామిడి కాయలను అందజేశారు తెలుపమని కోరగా వారు కేజీ మూడు రూపాయలు చొప్పున మామిడికాయలను అమ్మడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు.వెంటనే జి ఎస్ కే సి ఎం ఎన్ రాంపుయజమాని పై కూడా జిల్లా కలెక్టర్ కేసును నమోదు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి చివరి మామిడికాయ వరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని ఆ మొత్తాలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు.ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి విధించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని తెలిపారు. తోతాపూరి మామిడికాయ రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 0877 2236007 నకు ఫోన్ చేసి తెలపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. అంతకుముందు పాకాల మండలం,రామిరెడ్డి ఇండ్లు గ్రామం, ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలోని సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు అక్కడే ఉన్న రైతుల తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ? అవుతోందా అని ఆరా తీశారు ముందుగా వచ్చిన వారికి ముందుగా టోకెన్ జారీ చేయాలని అలాగే వారి పేరు వారి ఊరు వారి ఫోన్ నెంబర్ తదితర వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా చూడాలని ఉద్యాన మన సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అక్కడే ఉన్న కంప్యూటర్లో నమోదు చేసిన రైతుల వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి,పాకాల తహసిల్దార్ సంతోష్ సాయి, హార్టికల్చర్ అధికారి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఏ ఒక్క అవినీతి జరగలేదు

### వైసిపి గత ఐదేళ్ల పాలనలో అవినీతి, భూ కబ్జాలు, దౌర్జన్యాలు... జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి పాలల్లో అనేక అవినీతి, కుంభకోణాలు భూకబ్జాలు దోపిడీలు దొంగతనాలు జరిగాయని, ఏడాది కూటమి ప్రభుత్వంలో ఒక్క అవినీతి జరిగి ఉంటే నిరూపించాలని జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి సవాల్ విసిరారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలోని కార్పొరేషన్ భవన నిర్మాణానికి నిధులు లేక నిరుపయోగంగా ఉన్న కార్పొరేషన్ స్థలాలను విక్రయించి ఆ నిధులతో భవాని హనుమాన్ ని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే దానిపై వైసీపీ నాయకులు సోషల్ మీడియాలోనూ విమర్శలు చేయడం తగదన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్ లోని ప్రభుత్వ ఆస్తులను పర్యవేక్షించడం ధ్యేయంగా పెట్టుకుందని కాగా గత ఐదు ఏళ్లలో వైసీపీ పాలలో కార్పొరేషన్లోని అన్ని నిధులను దోచుకుని తలాలను కబ్జా చేసిన ఘనత వైసిపి నాయకులు ధరణి ఆయన పేర్కొన్నారు. అవినీతి జరిగిందని ఆధారాలతో సహ ఏంటి సిద్దమైన అని మీరు సిద్దమేనా అని ఆయన సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆకేపాటి సుభాషిని అనిల్ రాయల్, సుమన్ బాబు, మునుస్వామి, ఆముదాల వెంకటేష్, లక్ష్మి వంశీ లత రాజులు పాల్గొన్నారు.




## మా స్కూలు మాకే కావాలి... యనమల మంద విద్యార్థుల నిరసన

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మేము చదువుకుంటున్న పాఠశాలే మాకు కావాలని వెదురుకుప్పం మండలం యనమల మంద యూపీ స్కూల్ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. యనమల మంద పాఠశాల ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు యూపీ స్కూల్ గా నడుస్తుండేది.6, 7,8 ఎనిమిదవ తరగతి విద్యార్థులు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో గల ఆళ్ల మదుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాలని అధికారులు విద్యార్థులకు తెలియజేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు గురువారం ఉదయం నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన పాఠశాల లోనే చదువుకుంటామని, ఆళ్లమదుగు పాఠశాలకు వెళ్లే పరిస్థితి తమ విద్యార్థులకు లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. తమ గ్రామంలో ఉన్న యూపీ స్కూల్ లోనే 8వ తరగతి వరకు విద్యార్థులకు విద్యను బోధించే విధంగా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలని నిరసన కార్యక్రమంలో విన్నవించుకున్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి జోక్యం చేసుకొని జిల్లా స్థాయి అధికారులకు నివేదికలను పంపనున్నట్లు గ్రామస్తులకు వివరించారు. దీంతో గ్రామస్తులు, విద్యార్థులు నిరసనను విరమించుకున్నారు.

